# సామాన్యుడి చావుకథ

ది సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు

నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను. నా చావుకు ఎవరూ ఏ విధంగానూ బాధ్యులు కారు. కాజాలరు.

కమలాకరరావు.

* * *

ప్రియమిత్రులు నరసింహారావుకు

ఈ ఉత్తరం నీకు చేరేటప్పటికి నీ ప్రియమిత్రుడు ఈ లోకంనుంచి వేరే లోకంలోకి ప్రయాణిస్తూంటాడు. నా మరణానికి కారణం ఎవరూ కారు. అసలు ఏమీ లేదు. ఊరికే చచ్చిపోదా మనిపించింది పిచ్చెత్తిందేమోనని అనిపించిందా? పిచ్చీ గిచ్చీ అలాంటి దేమీ లేవు.

అసలు — మనిషి ఎందుకు పుడతాడు — ఏం చేస్తాడు — ఎందుకు చస్తాడు — అని నీ వెప్పుడైనా ఆలోచించేవా? నే నాలోచించిన విధానం, ఆ తరువాత కార్యక్రమం యిది. మనిషన్నవాడు ఏడుస్తూ పుడతాడు. పుట్టి - ఏడుస్తాడు, నవ్వుతాడు, నవ్విస్తాడు— చంటిపిల్లాడుగా ఉన్నప్పుడు. తల్లిదండ్రులకీ యింట్లో ఇంకా ఉన్న ముసలీ ముతకా అందరికీ ఆనందాన్ని, కాలక్షేపాన్ని కలుగజేస్తాడు. అప్పుడప్పుడూ జబ్బూ గిబ్బూ చేస్తే కొంచెం విచారాన్ని కూడా కలిగిస్తూ ఉంటాడు; వాడికి ముందూ వెనకా తోడబుట్టినవాళ్ళకి. ఆతరువాత వాడికి అన్నప్రాశనా అది జరగడం. మరి కొన్నాళ్ళకి బడి చదువూ ప్రారంభం. అది కాకపోతే చెట్లెక్కడం చెరువుల్లో దూకడం, డిగ్రీలు తీసుకోడమో, పొలాలుగట్రా కాలికి తీసుకోడమో లేక యీ రెంటికీ మధ్య వేలాడడంతోనో వాడి జీవితానికి నాందీ ప్రస్తావన జరుగుతుంది. తరవాత ఉద్యోగపర్వం దొరికేవరకూ దొరకలేదని ఏడుపు. దొరికిం తరువాత పనెక్కువనో మాకే జీతం తక్కువనో పక్కవాడి కెందుకనో ఏడుపు అలా ఏడ్చి ఏడ్చి ఇంకా కడుక్కుని సాయంత్రాలు సినిమాలకో షికార్లకో పోవడం — డబ్బు చాలకపోతుంటాచే. ఈ లోపున వాడికి పెళ్ళీ గిళ్ళీ అన్నీ అయిపోవడం, దేవుడినీ వాడికి పెళ్లి చేసినవాళ్లనీ తిడుతూ ఏడుస్తూ సంసారం యీడుస్తూ, కాలక్షేపం చెయ్యడం, ఇక్కట్లుపడాలూ, పిల్లలు పుట్టడాలూ, పిల్లల, చదువుల, చింగల పెరుగుదలలూ, పెళ్ళిళ్లూ చేయటాలూ. యీ లోపున చచ్చిపెద్దల తద్దినాలూ వగైరాలతో వాడి ప్రాణం సగం కొఱడం, మిగతాది ఎప్పుడో ఏడుస్తూనో ఏడిపిస్తూనో, నవ్వుతూనో నవ్విస్తూనో పోవడం. ఈ రెండోరకం అరుదు

జె. సత్యనారాయణ

నకో. నవ్విస్తూ చనిపోయిన వాడంటే గుర్తొచ్చింది — ఎక్కడో చదివిన జ్ఞాపకం — వాల్ విజ్‌నర్ అనే వాడొకడు చనువప్పుడు వాడి మత గురువును చూసి, "ఇప్పుడే నిబాస్‌తో మాటాడేను, నీతో అవసరం లే" దన్నాడుట. ఇది లా వదిలేద్దాం. అయితే యింతకూ మన కథానాయకుడున్నాడే — వాడు పుట్టి సాధించిన దేవిటి? ఎవరో మహాత్ముల సంగతి కాదు నే నడిగేది. సామాన్యుల సంగతి. వాడెందుకు పుట్టినట్టు. ఎందుకు చచ్చినట్టు. ఈ మధ్య సాధించే దేవిటి. పోనీ నీ సంగతే ఆలోచించు, ఎలాగో పుట్టేవు. పెరిగేవు జీవితాన్ని సామాన్యంగా నడిపేందుకు సరిపడేంత ఏదో యింత సంపాదిస్తున్నావ్. ఆఫీసుకు పోతావ్ ఏదో యింత పని చేసి సాయంత్రం షికారుకో సినిమాకో పోతావ్. అమ్మాయిలూ గిమ్మాయిలూ తిరిగితే కాలక్షేపం చేస్తావ్. తిరిగి తిరిగి

(63 వ పేజీ చూడండి)



"నేను ముసలివాణ్ణయిపోతున్నానని బాధకలిగినప్పుడల్లా, సినిమాకి వెడతాను. అందులో హీరో హీరోయినుల్ని చూసి ఫరవాలేదు మనం అని కాస్త ధైర్యం తెచ్చుకుంటాను......"

# సామాన్యుడి చావకథ

రూముకు చేరుకుంటావ్. తెల్లారితే పునరా వృత్తం.

ఈ నాటి రకరకాల మనుష్యులు నీకు తగలటం కన్నా స్వార్థం ఎక్కువగా కనబడ్డాలు నవ్వుతూ వాళ్ళ వాళ్ళ పనులు పూర్తిచేసుకోవడం. అవసరం ఉందనో, ఉంటుంది ముందుకనో నీవంటే యిష్టంలేని వాళ్ళుకూడ ముఖప్రీతి సంభాషణలు మొదలు పెట్టడం మనుష్యులని అవసరార్థం ఉపయోగించుకోడం మొదలుగాగల యీ ప్రపంచంలో ఉంటేవాడికంటే పోయినవాడే ధన్యుడనే ఉద్దేశంతో—

కమల.

మహారాజశ్రీ శేఖరం గారికి

మీరు నాయెడల చూపించిన ఆదరాభిమానాలకి నేను కృతజ్ఞత చూపకుండానే వెళ్ళిపోతున్నందుకు మన్నించండి. నా మనసెప్పుడూ మీపట్ల కృతజ్ఞతతో నిండి ఉంటేది.

కమలాకరం.

* * *

శ్రీ శేషశాస్త్రి గారికి,

మీరు జ్యోతిషాలు, వ్యాసరాలకీలు మొదలైనవన్నీ మానేస్తారనుకుంటాను. తుపాకీగుండు పేల్చినా 90 ఏళ్ళ వరకు బ్రతుకుతానన్నారు. ఇరవై అయిదో ఏటనే తుపాకీ గుండు అక్కర్లేకనే నేను చనిపోతున్నాను.

కమలాకరరావు.

* * *

ఈ ఉత్తరాలన్నీ కవర్లలో పెట్టి ఎడ్రసులురాసి పోస్టుడబ్బాలో వేసి హోటలుకు పోయి భోజనంచేసి తిరిగి రూముకు చేరుకున్నాడు కమలాకరం. పెట్టెతీసి తెల్లటి పొంటూ షర్టూ తీశాడు. షర్టు గాటిక్ నేసి బయలుదేరాడు. ఇంక ఈ కథలో కొన మెరుపు మొదలైన వేమీ లేవు.

వీధిలో నీళ్ళదగ్గరగా గిలజ్జ కమలాకరం గారికి వెనకాతల పాము బుసలాంటిది వినబడింది. వెనుదిరిగిచూస్తే శంకరం గాడు గొప్పతున్నాడు.

"ఏం యిలా వచ్చావ్"

"ఎడిశావ్ ఇంటికి వస్"

"అసలేం జరిగింది"

"ఇంకో తమాషాలు చేయ్యకు. నీకేం తెలుసు! ఇక్కడికి వచ్చి మనుష్యుల్ని చంపడానికి"

"ఇదంతా నీకెలా తెలుసు"

"ఎలా తెలిసిందంటావా. పిరికి వెధవ్వి! నీకు చావటంకూడా చేతగాదు. నీ ఉత్తరాల చిత్తుప్రతుల్ని అక్కడే ఉంచేవ్. అసలు ఎప్పుడూ ఎవరికీ ఉత్తరాలు రాయని వాడివి, అందులో సాయంత్రం యింటిదగ్గర ఉండని వాడివి ఏం చేస్తున్నట్టూ అని అప్పుడే అనుకున్నాను. పద పద."

"అరెరె! మరెలాగిప్పుడు. ఉత్తరాలన్నీ పోస్టు చేసేశాను"

"ఉత్తరాలన్నీ పోస్టుచేశాక వాటిని ఉండిపోనీ. అవాకేదో కల్పు పోస్టుడబ్బా దగ్గరవాళ్ళు పొద్దుటే ఏడున్నరకి టపా తీసే వేళ—"

మర్నాడు సాయంత్రానికి కమలాకరం తండ్రి రావటం, వాడిచేత ఓ గంట పోస్ట్‌మేను తెలుపు పెట్టించి వాణ్ణి తీసుకుపోవటం జరిగింది. మరో పదిహేనురోజులకి నాకొకటీ శంకరంగాడికొకటి కమలాకరం దగ్గరనుంచి ఉత్తరాలొచ్చాయి.

"దద్దాగ్రోయ!" అంటూ మొదలైన ఆ ఉత్తరాలతోపాటు కమలాకరం పెళ్ళి ఆహ్వాన పత్రికలు జతపరచి ఉన్నాయి. ★


## జమ్మి వారి "లివర్ క్యూర్"

### పసిబిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

### క్రమమైన నెలవారి కార్యక్రమం.

పసిపాపల లివర్ & స్ప్లీన్ వ్యాధుల విషయంలో మా ఖాతాదార్ల సుఖ, సౌఖ్యముల నిమిత్తము, మా డాక్టరుగారు యీ క్రింది ప్రదేశములలో ప్రతినెల నిర్ణీతమైన తేదీలలోను, గంటలలోను, తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.

| స్థలము | తేదీ | వేళ | అడ్రసు |
|---|---|---|---|
| ఖరగ్‌పూరు | 4 తే॥ | 9-11 | మెసర్సు యునైటెడ్ మెడికల్ స్టోర్సు, |
| | సా॥ | 3-5 | ఎస్. టి. ఇ. 155, రైల్వే మార్కెటు. |
| నెల్లూరు | 6 తే॥ | 9-11 | అజంతా హోటల్, ట్రంకురోడ్. |
| సికిందరాబాద్ | 8 తే॥ | 9-12 | తాజ్ మహల్ హోటల్, సరోజనీదేవిరోడ్. |
| హైదరాబాద్ | 9 తే॥ | 9-12 | న్యూతాజ్ మహల్ హోటల్, (లాడ్జింగ్ సెక్షన్) ఓల్డ్ ఇండియా కాఫీ హౌస్, రెసిడెన్సీరోడ్, |
| తెనాలి | 12 తే॥ | 9-11 | కన్యకాపరమేశ్వరి సత్రం. |
| గుంటూరు | 14 తే॥ | 9-11 | మెసర్సు మెడికల్ స్టోర్సు, కొత్తపేట. |
| ఉండిపూర్ | 15 తే॥ | 9-12 | మెసర్సు సిటీ కెమిస్ట్సు, పాకచి. |
| మచిలీపట్నం | 16 తే॥ | 9-11 | మెసర్సు ఆనంద ఫార్మసీ, కెమిస్ట్సు, మెయిన్‌రోడ్. |
| రాజమండ్రి | 19 తే॥ | 9-11 | మెసర్సు ఈశ్వరదాస్ & కంపెని, బాండు కంపెనీ ఏజెంట్లు, 8/101 ఇన్నీస్‌పేట, |
| భీమవరం | 20 తే॥ | 9-11 | మెసర్సు ప్రసాద్ సన్సు & కం, కెమిస్ట్సు. |

## జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

బ్రాంచీలు: 17/288-హిందీ వీధి, గాంధీనగర్, బకింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ-2. * ఓరుగంటివారివీధి, విజయనగరంసిటీ.
182/1, మహాత్మగాంధి రోడ్డు, కలకత్తా.



## అతి చౌక! త్వరపడండి!

మంచి సువాసనలుగల రూ 12 లకు అమ్ముచున్న 4 రకాల మంచి అత్తరు సీసాలు, అందరికి తెలియజేయుటకుగాను, ఇప్పుడు రూ 6 లకే యివ్వబడుచున్నాయి. పోస్టుఖర్చులు ఉచితం. ఇవన్నీ మీరు రోజూ వాడినా, ఒక సంవత్సరం ఆనందించుటకు సరిపోవును. రోజుకొక రకము వాడి సంతోషించవచ్చు. మీవారికి బహుమతిగా యివ్వవచ్చు. మీ యింటిని, మనస్సును సంతోషపెట్టే సువాసనలమయం, వీటితో చేయవచ్చు. ఈ 4 సీసాలు, 4 రకాల మరుపురాని మంచి సువాసనలు, ఒకరికొకసారి మాత్రం పంపబడును.

భారత్ సెంటు ఇండస్ట్రీస్, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే మీకు వీ. పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.

SWASTIK.